మీ వార్త మాకు పంపండి: 92949 92992
06.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల
సంపుటి 01 | సంచిక 55
TELANGANA CAPITAL EVENING EDITION
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com
పేజీలు 4




## ఉద్యమ పార్టీకి..

# గడ్డు పరిస్థితి

## ఉద్యమ నేలపై బోసిపోయిన బీఆర్ఎస్

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న జిల్లా.. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన జిల్లా.. ఉద్యమ పార్టీకి అండగా నిలిచిన జిల్లా.. ఉద్యమ నేతను అక్కున చేర్చుకున్న జిల్లా.. అటువంటి జిల్లాలో ఇప్పుడు ఆ ఉద్యమ పార్టీ ఎందుకు భంగపాటుకు గురైంది..? పార్టీ కేడర్‌ను కాపాడుకునేందుకు ఎందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది..? ఏ ఎన్నికల్లో అయినా రికార్డు మెజార్టీ కట్టబెట్టిన ఆ జిల్లాలో ఇప్పుడు ఉనికి ఎందుకు కోల్పోతోంది..? ఉద్యమాన్ని నమ్ముకొని పార్టీలోకి వచ్చిన వారంతా ఇప్పుడు ఒక్కరొక్కరుగా ఎందుకు వీడుతున్నారు..? మొన్నటివరకు ఏ ఎన్నికలైనా ఏకపక్షంలా ఫలితాలు కట్టబెట్టిన జిల్లాలో.. ఇప్పుడు వరుస ఓటములు ఎదురవ్వడానికి కారణాలు ఏంటి..? ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలను ఈ ప్రశ్నలే వేధిస్తున్నాయి. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒక్కో నేత లోలోపల మదన పడుతున్నారు. ఇంతటి పరాజయానికి గల కారణాలను వెతికే పనిలో పడ్డారు.

ఒకప్పుడు పార్టీకి అండగా నిలిచిన జిల్లా

ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జిల్లా

కేసీఆర్‌కు రికార్డు మెజార్టీ ఇచ్చిన జిల్లా..

గత రెండు పర్యాయాల్లో ఎందుకు తిరస్కరణకు గురైనట్లు..?

నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ మదనపడుతున్న కేడర్

కారణాలు వెతుకుతున్న గులాబీ శ్రేణులు

2



SPECIAL STORY

# ఉద్యమ పార్టీకి.. గడ్డు పరిస్థితి

- ఉద్యమ నేలపై బోసిపోయిన బీఆర్ఎస్
- ఒకప్పుడు పార్టీకి అండగా నిలిచిన జిల్లా
- ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జిల్లా
- కేసీఆర్‌కు రికార్డు మెజార్టీ ఇచ్చిన జిల్లా..
- గత రెండు పర్యాయాల్లో ఎందుకు తిరస్కరణకు గురైనట్లు..?
- నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ మదనపడుతున్న కేడర్
- మొదటిసారి పార్లమెంటులో ప్రాతినిధ్యం కోల్పోయిన పార్టీ
- కారణాలు వెతుకుతున్న గులాబీ శ్రేణులు

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న జిల్లా.. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపిన జిల్లా.. ఉద్యమ పార్టీకి అండగా నిలిచిన జిల్లా.. ఉద్యమ నేతను అక్కున చేర్చుకున్న జిల్లా.. అటువంటి జిల్లాలో ఇప్పుడు ఆ ఉద్యమ పార్టీ ఎందుకు భంగపాటుకు గురైంది..? పార్టీ కేడర్‌ను కాపాడుకునేందుకు ఎందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది..? ఏ ఎన్నికల్లో అయినా రికార్డు మెజార్టీ కట్టబెట్టిన ఆ జిల్లాలో ఇప్పుడు ఉనికి ఎందుకు కోల్పోతోంది..? ఉద్యమాన్ని నమ్ముకొని పార్టీలోకి వచ్చిన వారంతా ఇప్పుడు ఒక్కరొక్కరుగా ఎందుకు వీడుతున్నారు..? మొన్నటివరకు ఏ ఎన్నికలైనా ఏకపక్షంలా ఫలితాలు కట్టబెట్టిన జిల్లాలో.. ఇప్పుడు వరుస ఓటములు ఎదురవ్వడానికి కారణాలు ఏంటి..? ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలను ఈ ప్రశ్నలే వేధిస్తున్నాయి. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒక్కో నేత లోలోపల మదన పడుతున్నారు. ఇంతటి పరాజయానికి గల కారణాలను వెతికే పనిలో పడ్డారు.

## ఒకప్పుడు ఘన చరిత్ర..

నాటి తెలంగాణా రాష్ట్ర సమితి అయినా.. నేటి భారత రాష్ట్ర సమితి అయినా.. ఆ పార్టీ సెంటిమెంట్ అడ్డా కరీంనగర్. నాడు 2001లో పార్టీ ఆవిర్భావం తర్వాత.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమానికి ఊపిరిపోయిన సింహగర్జన సభ ఇక్కడే ఏర్పాటు చేశారు. నాటి టీఆర్ఎస్‌కు, నేటి బీఆర్ఎస్‌కు పార్టీ చరిత్రలో ఓ మైలురాయి. 2009, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మలి దశకు ఊపిరి పోసింది కూడా ఇక్కడే. ఆంధ్రాలో ఊపందుకున్న ఉద్యమంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ యూటర్న్ తీసుకోవడంతో.. తెలంగాణాలో ఉద్యమం మరింత తీవ్రమైంది. తెలంగాణ సాధనలో భాగంగా 2009 డిసెంబర్ 29న ఉద్యమ నేత కేసీఆర్.. సిద్దిపేట శివార్లలోని రంగధాంపల్లి వద్ద ఆమరణ దీక్షకు సిద్ధమయ్యారు. కరీంనగర్ ఉత్తర తెలంగాణ భవన్ నుంచి సిద్దిపేటకు బయల్దేరిన కేసిఆర్‌ను.. కరీంనగర్ శివార్లలోని అల్గూనూరు వద్ద పోలీసుల అరెస్ట్ చేయడం.. ఖమ్మం తరలించడం.. ఆసుపత్రిలో కూడా కేసీఆర్ తన ఆమరణ దీక్ష కొనసాగించడం వంటి ఎన్నో కీలక ఘట్టాలకు.. కరీంనగర్ కేరాఫ్‌గా నిలిచింది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన.. ఉద్యమ నేత కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అవ్వడం బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో మరిచిపోలేని చరిత్ర.

## మూడో స్థానానికి పరిమితం..

అయితే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకోవడంతో రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై పడింది. సెంటిమెంట్ బేస్డ్‌గా పాలిటిక్స్ చేయడంలో బీఆర్ఎస్‌ది అందెవేసిన చేయి అనే టాక్ ఉంది. అందుకే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో మరోసారి సెంటిమెంట్ జిల్లా నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. అదే సెంటిమెంట్ గ్రౌండ్ అయిన ఎస్ఆర్ఆర్ మైదానాన్ని ఎంచుకుంది. మార్చి 12వ ఈ సభ నిర్వహించారు. కానీ.. ఇంత చేసినా ప్రజలు మాత్రం ఆ పార్టీని అక్కున చేర్చుకోలేకపోయారు. ఏకంగా మూడో స్థానానికి పరిమితం చేశారు.

## కేసీఆర్‌కు రికార్డు విజయం

2004లో జరిగిన 14వ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితితోనూ, తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీతోనూ పొత్తు కుదుర్చుకుంది. ఆ సమయంలో టీఆర్ఎస్ తరఫున ఆ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు, బీజేపీ తరఫున సి.హెచ్.విద్యాసాగర్ రావు పోటీపడ్డారు. హోరాహోరీగా జరిగిన పోరులో కె.చంద్రశేఖరరావు 1,31,168 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో విద్యాసాగర్ రావుకు రెండో స్థానం లభించింది. లోక్‌సభ సభ్యుడిగా ఉన్న కె.చంద్రశేఖర్ రావు రాజీనామా చేయడంతో 2006లో ఉపఎన్నిక అనివార్యమైంది. 2004లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పొందిన కేసీఆర్ ఈసారి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పుడు కూడా తెలంగాణ సెంటిమెంట్ నేపథ్యంలో సునాయసంగా అత్యధిక మెజారిటీతో విజయం




సాధించారు. సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన టి.జీవన్ రెడ్డిపై రెండు లక్షలకు పైగా మెజారిటీ పొందారు. తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల మూకుమ్మడి రాజీనామాలతో 2008లో మరోసారి ఉపఎన్నికలు జరిగాయి. మూడో పర్యాయం సైతం కె.చంద్రశేఖరరావు ఎన్నికల రంగంలోకి దిగారు. ఈ ఎన్నికల్లో 15,765 ఓట్ల తేడాతో కేసీఆర్ సమీప సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన టి.జీవన్ రెడ్డిపై గెలిచారు.

## వినోద్ కుమార్‌కు జైకొట్టి..

2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పొన్నం ప్రభాకర్, ప్రజారాజ్యం పార్టీ తరఫున వెలిచాల రాజేందర్ రావు, మహాకూటమి తరఫున పొత్తులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన బి.వినోద్ కుమార్ పోటీచేశారు. తొలుత కె.చంద్రశేఖరరావు కుమారుడు కె.తారక రామారావును ఇక్కడి నుండి పోటీ చేయించాలనుకున్నా చివరి నిమిషంలో ఆయనకు సిరిసిల్ల అసెంబ్లీ టికెట్టు ఇచ్చారు. ఇక 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీలో నిలిచిన వినోద్ కుమార్‌ను ప్రజలు గెలిపించారు.

## సంజయ్ బంపర్ విక్టరీ

2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కు 4,98,276 ఓట్లు వచ్చి 90వేల మెజార్టీతో ఎంపీగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు 4,08,768 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 1,79,258 ఓట్లు పోలయ్యాయి. 2024 ఎన్నికల్లో కూడా బండి సంజయ్ రికార్డు విజయం సాధించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేరిట ఉన్న అత్యధిక రికార్డును బ్రేక్ చేశారు. 2006 ఉపఎన్నికలో 2,01,582 ఓట్ల ఆధిక్యంతో కేసీఆర్ విజయం సాధించారు. 2014లో వినోద్‌కు 2,05,007 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సారి ఎన్నికల్లో సంజయ్ ఏకంగా 2,25,209 ఓట్ల మెజారిటీతో రికార్డు నెలకొల్పారు.

## ఎందుకింత చేదు ఫలితాలు..?

ఒకప్పుడు ఏ గ్రామాన చూసినా గులాబీ జెండాలే కనిపించేవి. ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జెండానే ఏకపక్షంగా ఎగిరేది. కానీ.. ఇప్పుడు పరిస్థితులు అన్నీ తలకిందులయ్యాయి. గులాబీ కంచుకోటల్లోనూ ఇతర పార్టీలు పాగా వేశాయి. దీంతో ఇప్పుడు పార్టీ ఏ గ్రామాన కూడా కనిపించలేని పరిస్థితి నెలకొంది. అయితే.. ఇదంతా బీఆర్ఎస్ ముఖ్యనేతల స్వయం కృపరాదమే కారణమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పదేళ్లు అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అక్రమాలు.. చేసిన అక్రమ దందాలే వారి పాలిట శాపాలుగా మారాయని చెప్తున్నారు. మరోవైపు.. ఎంతసేపూ సెకండ్ కేడర్ లీడర్లనే పట్టించుకోవడం, క్షేత్రస్థాయిలో ప్రజలను లెక్కచేయలేకపోవడం కూడా మైనస్‌లా మారిందని టాక్. పదేళ్ల కాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు కూడా తమ కార్యకర్తలు, లీడర్లకే అందాయి తప్పితే సామాన్య ప్రజలకు ఇచ్చిన దాఖలాలు లేవు. అది కూడా ప్రజల్లో వ్యతిరేకత రావడానికి కారణమైంది. లోకల్‌గానూ నాయకులు స్కీములలో ఇష్టారాజ్యంగా చేతివాటానికి ప్రదర్శించడం కూడా ఈ ఓటమికి కారణాలయ్యాయని తెలుస్తోంది. ఏదిఏమైనా ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఓ వెలుగు వెలిగిన టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఇప్పుడు అంధకారంలో మునిగిపోయిందనేది వాస్తవం.

# బండి గెలుపుతో బిజెపి సంబరాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బండి సంజయ్ అత్యధిక మెజార్టీ పొందడం, ఎన్ డి ఎ కూటమి మెజార్టీ సాధించి మోడీ ప్రధాని పదవి చేట్టనుండడం తో మండల బీజేపీ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.మండల పార్టీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు స్థానంలో ఇప్పటి వరకు ఎవరూ సాధించని మెజార్టీ తో బండి సంజయ్ కుమార్ గెలవడం సంతోష దాయకమని,బీజేపీకి తెలంగాణ లో రానున్న రోజుల్లో ఇక తిరుగులేదని అన్నారు.అదేవిధంగా కేంద్రం లో మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి హ్యాట్రిక్ విజయం సాధించడం తో భారత దేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో దూసుకెళ్ళడం ఖాయం అని,భారత్ తిరుగులేని శక్తి గా ఆవిర్భవిస్తుంది అన్నారు.ఈకార్యక్రమంలో మామిడి హరీష్, ప్రసన్న కుమార్ ,బీజేపీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుసుకుందాం

### బార్ కోడ్స్ ఎందుకు ఉపయోగిస్తారు?

రకరకాల ఫ్యాన్సీ, స్టేషనరీ వస్తువుల నుండి పచారీ సరుకుల వరకు అన్నింటి ప్యాకింగ్‌లపై ఈ మధ్య కనిపిస్తున్న నల్లని గీతలను 'బార్ కోడ్స్' అంటారు. వీటిలో ఆయా వస్తువులకు సంబంధించిన వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. బార్ కోడ్‌లోని వివరాలను స్కానర్ లేదా రీడర్ అనే యంత్రం సాయంతో తెలుసుకోవచ్చు. కంప్యూటర్‌తో అనుసంధానించి ఉండే ఈ స్కానర్ ద్వారా వివరాలు 0,1 సంఖ్యలు ఉండే బైనరీకోడ్ రూపంలో తెరపై పడతాయి. ఈ కోడ్‌తో సరితూగే సమాచారాన్ని కంప్యూటర్ అందిస్తుంది. వస్తువులపై ఉండే బార్‌కోడ్‌ను స్కానర్ ఎదుట పెట్టగానే, స్కానర్ నుంచి వచ్చే లేజర్ కిరణాలు దానిపై పడి పరావర్తనం చెందుతాయి. స్కానర్‌లోని దర్పణం ఆ సంకేతాలను కంప్యూటర్‌కు పంపుతుంది. కంప్యూటర్‌లో ఇవి విద్యుత్‌సంకేతాలుగా మారి తెరపై 0,1 సంఖ్యల రూపంలో కనిపిస్తాయి. బార్ కోడ్‌లో ఆ వస్తువు ఏ దేశంలో ఎప్పుడు తయారైనదో, ఎవరు దానిని ఉత్పత్తి చేశారో, ధర ఎంతో లాంటి వివరాలు ఉంటాయి. బార్ కోడ్‌లలో అనేక రకాలు ఉంటాయి. కోడ్‌లలో గీతలకింద సంఖ్యలతో సూచిస్తారు. ఉదాహరణకు సాధారణంగా మార్కెట్లో కనిపించే వస్తువులకు చెందిన కోడ్ (యూనివర్సల్ ప్రోడక్ట్ కోడ్) 12 అంకెల్లో ఉంటుంది. ఇందులో మొదటి అంకె ఆ వస్తువు తయారైన దేశపు కోడ్‌ను, తర్వాత అయిదు అంకెలు ఉత్పత్తిదారు కోడ్‌ను, ఆ తర్వాత అయిదు అంకెలు వస్తువు వివరాలను తెలుపుతాయి. చివరి అంకె ఆ కోడ్ కచ్చితత్వాన్ని చెబుతుంది. కంప్యూటర్‌లోకి ముందుగానే ఎక్కించిన వివరాలన్నీ ఈ కోడ్‌ను స్కానర్ చదవగానే తెరపై కనిపిస్తాయి. ఈ విధానం వల్ల ఒక్కో వస్తువు ధరను వేరువేరుగా చూసుకోవడం, వాటి ధరలను విడివిడిగా రాయడం వంటి పనులు తప్పి సమయం ఆదా అవుతుంది. రోజు మొత్తం మీద ఏయే వస్తువులు అమ్ముడయ్యాయో, ఆదాయమెంతో లాంటి వివరాలు కూడా కచ్చితంగా క్షణాలమీద తెలుస్తుంది.

(సేకరణ: తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)







# వృథాగా పోతున్న భగీరథ నీరు

### కన్నెత్తి చూడని మిషన్ అధికారులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ఇంటింటికి భగీరథ నీరు భాగ్య మెరుగు కానీ వృథాగా పోతున్న నీటిని ఆపండి అని వాహనదారులు మిషన్ భగీరథ అధికారుల అనసత్వంపై మండిపడుతున్న పరిస్థితి రామడుగు మండలం పందికుంటపల్లి గ్రామంలో ఏర్పడింది. గత కొద్ది నెలలుగా షా నగర్ నుండి గంగాధర వెళ్లే త్రోవలో మిషన్ భగీరథ నీరు లీకవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, రోడ్డు నిండా మొత్తం బురదమయం కావడంతో రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతుందని వాహనదారులు అధికారులపై ఆగ్రహిస్తున్నారు. ఇలా వృథాగా నీరు పోవడం వల్ల రోడ్లు పాడయ్యే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇట్టి సమస్యను కొంతమంది స్థానిక కార్యదర్శి తెలిపిన సంబంధిత అధికారులకు తెలపడంలో అలసత్వం వహిస్తున్నారని తెలియజేశారు. అసలే ఎండాకాలం గ్రామాలలో చెరువులు కుంటలు ఎండిపోయిన సంగతి తెలిసిందే... ఉన్న నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత జనాలకు ఉంటే వాటిని సంరక్షించే పెద్ద బాధ్యత అధికారులపై ఉన్నదని చెప్పుకోవాలి. ఇకనైనా గ్రామ శివారులో ఏర్పడిన సమస్యను గుర్తించి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఐదు రోజులపాటు కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఈ నెల 10వ తేదీన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో గురువారం శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, మెగా క్యాంప్‌కు మంచి స్పందన లభించిందని తెలిపారు. రేపు మండల కేంద్రంలో యువతకు కబడ్డీ పోటీలు నిర్వహించి గెలిచిన జట్టుకు నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్య ప్రదాత అయిన కవ్వంపల్లి ఎమ్మెల్యే కాక ముందు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సాధించారని అన్నారు. ఎమ్మెల్యే నూరేళ్ళు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరజిల్లా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు అంతగిరి విన య్ కుమార్, ఎర్రోజు సంతోష్,బడుగు లింగం, కాసుపాక రమేష్, కరేద కరుణాకర్ రెడ్డి,యాస తిరుపతి,నవీన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేపమందు అశాస్త్రీయమైనది

### జెవివి రాష్ట్ర కమిటీ సభ్యుడు రామరాజు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** బత్తిని సోదరులు పంపిణీ చేసే చేప మందును ఆశాస్త్రీయమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు సీ.రామరాజు అన్నారు. జూన్ 8,9 తేదీలలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పేరుతో చేపను నోట్లో పెట్టి మింగించడం జరుగుతుంది. దీనివల్ల ఉబ్బసం తగ్గుతుందని ప్రచారం చేయడంతో ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తరలి వెళ్తున్నారు. ఈ చేప మందులో ఉబ్బసాన్ని తగ్గించే మందు ఏది లేదని ప్రయోగశాలలో ప్రయోగపూర్వకంగా నిర్ధారించబడినదని వారు తెలిపారు. చేప మందుపై సిటీ సివిల్ కోర్టు 2012లో తీర్పును వెలువరించిందని, దీనిని మందు అనొద్దని చెప్పిందని తెలిపారు. బత్తిన సోదరులు ఇప్పుడు చేప ప్రసాదం పేరుతో పంపిణీ చేస్తున్నారని, వాస్తవంగా వర్షాకాలం ప్రారంభం కాగానే ఆస్తమా వ్యాధిగ్రస్తులు అనేక అవస్థలు పడుతుంటారన్నారు. ఈ సమయంలో ఉపశమనం కోసం వారిలో ఏ మందు ఇచ్చిన వేసుకునే బలహీనత ఏర్పడుతుంది. దీన్ని ఆసరగా చేసుకుని చేప మందు ఆస్తమా వ్యాధిని తగ్గిస్తుందని బత్తినిసోదరులు ప్రచారం చేసుకుంటూ ఏళ్ళ తరబడి నుంచి పంపిణీ చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి సైన్స్ లేని మందును వాడొద్దని పిలుపునిచ్చారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు గారు మాట్లాడుతూ... ఆస్తమా అనేది దీర్ఘకాలమైన జబ్బు, తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. ప్రతి ఆయాసం అస్తమా కాదు. ఆయాసం, దగ్గులకు అనేక కారణాలు ఉండవచ్చు. కావునా వాటిని తెలుసుకొని ఆధునిక చికిత్స పొందాలి. చేప ప్రసాదం పంపిణిపై ప్రభుత్వం పునరాలోచించాలి. ఇలాంటి సైన్సు లేని మందులకు ప్రజలు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ప్యారం లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి మేడిపట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో సత్తా చాటిన విద్యార్థి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** నేషనల్ ఎంట్రెన్స్ కం ఎలిజిబులిటీ టెస్ట్ నీట్‌లో మండల కేంద్రం బెజ్జంకిలోని పాపయ్యపల్లికి చెందిన విద్యార్థి సత్తా చాటినాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ధోనే వసంత ప్రభాకర్‌ల ద్వితీయ కుమారుడు శరత్ చంద్ర నీట్‌లో 720 మార్కులకు 568 మార్కులు సాధించారు. ఆల్ ఇండియా స్థాయిలో 94.89 శాతంతో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఆయనకు ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ తప్పకుండా లభిస్తుందని, గ్రామీణ ప్రాంతం నుండి డాక్టర్ అయ్యే అవకాశం ఉందని పలువురు తెలుపుతున్నారు. ఆయన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు గ్రామీణ ప్రాంతంలో చదివి, హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా శరత్ చంద్ర ను పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.



# డింపుల్ వయ్యారాలు అదరహో..!!

తెలుగు సినీపరిశ్రమలో అంతగా పరిచయం అవసరం లేని హీరోయిన్స్ లిస్టులో డింపుల్ హయాతి కూడా ఒకరు. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. 2017లో గల్ఫ్ సినిమాతో ప్రయాణం మొదలుపెట్టిన డింపుల్.. ఆ తర్వాత పలు తెలుగు, తమిళ్, హిందీ చిత్రాల్లో నటించింది. అయితే.. ఇంతవరకు హయాతికి అనుకున్న స్థాయిలో స్టార్ డమ్ రావడం లేదు. అయినా ఫాలోయింగ్ మాత్రం సూపర్బ్‌గానే ఉందని చెప్పాలి. ఎన్నో చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసి పాపులర్ అయిన డింపుల్ హయాతి.. గద్దలకొండ గణేష్ సినిమాతో మరింత ఫేమస్ అయింది. తెలుగులో చివరి సారిగా ఖిలాడీ, రామబాణం సినిమాల్లో నటించింది. కానీ.. ఈ చిత్రాలు అంతగా విజయాన్ని అందుకోలేకపోయాయి. దీంతో మరో ప్రాజెక్టు ఏమీ ప్రకటించకుండానే ఆమె సైలెంట్ అయింది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే డింపుల్ హయతి పక్కా తెలుగమ్మాయి..!!

cinema

